PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 361 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 25 డిసెంబర్ 2024


## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం




## అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ







## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్ తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

**• ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్**

**ఖమ్మం,24 (పీసీడబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క



పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

**కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు**



**విశాఖపట్టణం,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు


వివరాలు 2లో


# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన


వివరాలు 2లో





## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

**- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్**




## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- విచారణ జనవరి 7కు వాయిదా



**హైదరాబాద్,24 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ


వివరాలు 2లో


# ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

**• ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడం తో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేందప్రభుత్వం ధరలను నియం త్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ


వివరాలు 2లో




## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లా, రాష్ట్ర క్రైస్తవులందరికీ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఓ ప్రకటన విడుదల చేశారా యన. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయి" అని తన క్రిస్మస్ సందేశంలో ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్రిస్మస్ సందర్భంగా నేడు పట్టణంలోని పలు చర్చిలలో పాల్గొననున్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా వాల్మీకి ఆవాసానికి చేయూత



**జగిత్యాల, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని సేవాభారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసానికి పట్టణంలోని బచ్ పన్ స్కూల్ యాజమాన్యం ఆర్థికసాయం అందించారు.డిసెంబర్ 23 రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో రైతు మేళ కార్యక్రమం ఏర్పాటు చేశారు.రైతుల వేషధారణలో విద్యార్థులు కూరగాయలు విక్రయించారు. ఈ కార్యక్రమం ద్వారా రు.11,346 డబ్బు సమకూరింది. కాగా ఆ మొత్తాన్ని వాల్మీకి ఆవాసానికి సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్ పన్ స్కూల్ కరస్పాండెంట్ వెల్మ నవీన్ రెడ్డి, సమతా రెడ్డి,రాణి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

కురవనున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. బుధవారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని జగన్నాథ్ కుమార్ తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకి 35 నుంచి 45 కిలోమీటర్లు, గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. కోస్తా ఆంధ్ర తీరంలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నేడు, రేపు కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 5-6 రోజులుగా మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. మరో 3-4 రోజులు కూడా పడవలు ఒడ్డుకే పరిమితం కనున్నాయి. ఇక భారీ వర్షాలు కురిసే జిల్లాలలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీతో అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగియనుంది. గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు జనవరి 1, 2025 నుంచి మార్చి 31, 2025 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువును పొడిగిస్తూ ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు సంబంధిత అధికారులు సమాచారం అందజేశారు.




## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

(మొదటి పేజీ తరువాయి)

అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

- ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన
- అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):**రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్



**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్ట్‌లు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట్ విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేద్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు.

## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం




**హైదరాబాద్,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

# ఖబర్దర్ అమిత్ షా మాఫీ మాంగో..!



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ డిమాండ్ చేశారు. మనం మంగళవారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.. స్టే?ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలు మన రాజ్యాంగన్ని ప్రశంశిస్తుంటే అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవనించడం చాలా దుశ్చర్య.. అమిత్ షా వెంటనే భర్తరాఫ్ చేయాలనీ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్బంగా మీడియా ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మొదటి నుంచి బీజేపీ ప్రభుత్వం మత తాత్వాన్ని ప్రేరేపిస్తూ, కాంగ్రెస్ పార్టీ పై విషం చీమ్ముతుందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ గాంధీ కుటుంబంపై అనూచిత వాక్యలు చేసి తీరు... పార్లమెంట్ సాక్షిగా అంబెద్కర్ పై అమిత్ షా మాట్లాడిన తిరుపై ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర మంత్రి మండలి నుంచి తొలగించాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు జుర్రు సంపత్, మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, అక్కల శంకర్, కనుకం రాజయ్య. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, దండ చంద్ర రెడ్డి, అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, అమర్సింగ్, మాజీ వార్డు మెంబర్లు ఎర్రోళ్ల మల్లయ్య, జుర్రు మల్లేష్, గుండు శంకర్,గుండు సాంబరాజు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్, గొల్లకృష్ణం పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కనుపర్తి సంపత్, శ్రీపతి రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని రాయపర్తి మండలంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 45 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 45,00,720 రూ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి .ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూపేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.పేదలు, రైతులు, వృద్ధులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని అన్నారు.పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# 27న దేశాయ్ పేట్‌లో జరిగే డైరీ ఆవిష్కరణ, సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27న వరంగల్ దేశాయ్ పెట్ రోడ్డులోని కేఆర్ గార్డెన్ లో జరిగే డైరీ ఆవిష్కరణ, సన్మాన కార్యక్రమాన్ని పెన్షనర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ అన్నారు. మంగళవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఖిలా వరంగల్ మండల కమిటీ, ఖిలా వరంగల్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే.. సందర్భంగా సీనియర్ పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ ,ఏకశిలా నగర్ లో జరుగగా.., అధ్యక్ష వర్గంగా వి. సోమేశ్వర రావు,జి నరసింహా రాములు వ్యవహరించారు. ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ.. పెన్షనర్ల పితామహుడు డి ఎస్ నకారా చేసిన న్యాయపోరాటం గురించి వివరించారు. ఆయన చూపిన బాటలోనే పెన్షనర్ల సంఘం పని చేస్తుందని తెలిపారు. మన సమస్యలను ప్రాతినిధ్యాలు,సంప్రదింపుల ద్వారా లేదా న్యాయ పోరాటం ద్వారా పరిష్కరిస్తూ వస్తున్నామని తెలియజేసారు. 27- 12-2024 నాడు వరంగల్ జిల్లా పక్షాన 2025 డైరీ ఆవిష్కరణ సీనియర్ పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం దేశాయిపేట్ రోడ్ లోని కె ఆర్ గార్డెన్స్ లో వుంటుందని, ఆ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. 60 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు, గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య ,కె కృష్ణ మూర్తి ,యన్ సదానందం, రవీందర్ తదితరులు పాల్గొని నలుగురు సీనియర్ పెన్షనర్లను శ్రీయుతులు మదాటి భద్రయ్య, టి సద్గుణా చారి, గూడూరు శ్రీనివాస రావు, పోషాల ఎల్లయ్య లను ఘనంగా సన్మానించారు.

# మనువాదుల దాడి నుండి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**కురవి, డిసెంబర్24(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగాన్ని మార్చాలనే,అమిత్ షా లాంటి వారు అంబేద్కర్ ని అవమానించే విధంగా ప్రవర్తించే, మనువాదుల దాడిని తిప్పి కొట్టడానికి ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు .సిపిఐ కొరవి మండల కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ లాంటి మహానీయున్ని సాక్షాత్తు దేశ హోమ్ మినిస్టర్ అవమానించడం అంటే దేశంలోని కోట్లాదిమంది దళిత గిరిజన బలహీన వర్గాలను అవమానించినట్లేనని, గత పదిహేళ్లుగా బిజెపి వ్యూహాత్మకంగా, లౌకిక ప్రజాస్వామిక, సమాఖ్య, విధానాలను నిర్వీర్యపరచడానికి బరితెగించి ప్రయత్నాలు కొనసాగిస్తుందని, భారత రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని స్థాపించడానికి చేసే ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ 99 ఏళ్ల ఆవిర్భావ ఉత్సవాలను ఈనెల 26వ తారీఖున ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, దొంతు రామ్మూర్తి,దూది కట్ల సారయ్య,బొల్లం ఉప్పలయ్య, కురియాల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో పాలకుల వైఫల్యం

- ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి కరువు
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**నర్సంపేట, డిసెంబర్ 24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం కోసం అనేక ఆశాజనకమైన హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని అరకొర అమలు చేసి గొప్పగా ప్రచార ఆర్భాటం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదానిలాంటి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాల రూపొందిస్తూ హక్కుల కోసం పోరాడే శ్రామికులపై నియంతృత్వంగా నిర్బంధాన్ని ప్రయోగిస్తుండగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపించి ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకతీతంగా ప్రజా పోరాటాలను చేపట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.**జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజా ఉద్యమం: పెద్దారపు రమేష్...** చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లా పాలకుల వైఫల్యంతో ఎంతో వెనుకబడి ఉన్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ఉద్యమాలను చేపట్టి అవినీతి అక్రమాలు భూ కబ్జాలపై ఎక్కడికక్కడ స్పందించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పోరాటాలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మందరవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా నాయకులు కుసుంబ బాబూరావు వంగల రాగసుధ నాగెల్లి కొంరయ్య కనకం సంధ్య మహమ్మద్ రాజాసాహెబ్ కొత్తకొండ రాజమౌళి సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం గటికె జమున ఐతమ్ నగేష్ ఎగ్గని మల్లికార్జున్ ఎల్లబోయిన రాజు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య బత్తిని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తోరూర్‌లోని లైన్స్‌క్లబ్లో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**తొర్రూర్ ప్రతినిధి, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోనిపెన్షనర్లు యువతకు ఆదర్శం పెన్షనర్ల జీవిత అనుభవాలు, విలువలు, మరియు వారు సమాజానికి అందించిన కృషి ప్రతి కొత్త తరానికి స్ఫూర్తిదాయకం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూపెన్షనర్లు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, వారి సేవలకు గౌరవంగా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పెన్షనర్లు తమ జీవితంలో అత్యంత కీలకమైన సమయాన్ని సమాజానికి, ప్రభుత్వ సేవలకు అంకితమిచ్చారని, వారి కృషి ఫలితంగా ఈ రోజు మన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వృద్ధుల సంక్షేమానికి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. ఆసరా పెన్షన్ పథకం వంటి పథకాలు వృద్ధులకు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయని, రాష్ట్రంలోని ప్రతి వృద్ధుడు ఆర్థికంగా స్వావలంబి జీవితాన్ని గడపాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.పెన్షనర్లకు ప్రభుత్వ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని వివరించారు.వైద్య సేవలు వృద్ధులకు వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. కుటుంబ విలువలు పెన్షనర్లను గౌరవించడం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత అని, వారు తమ జీవితాంతం అందించిన సేవలకు అందరూ కృతజ్ఞతగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు పార్టీ శ్రేణులు, పెన్షనర్లు, తదితరులు, పాల్గొన్నారు.



# మాచిడి రాజయ్య గౌడ్ కుటుంబానికి పరామర్శించిన పెండ్యాల రామ్ కుమార్ రిపోర్టర్, స్నేహితులు...



**మంథని, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని పట్టణంలోని గౌడ్స్ వీధి కి చెందిన అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మాచిడి రాజయ్య గౌడ్(గుడ్డి రాజన్న) ఈరోజు తెల్లవారుజామున మృతి చెందగా వారి దయనీయ పరిస్థితిని తెలుసుకున్న మంథని పట్టణానికి చెందిన పెండ్యాల రామ్ కుమార్ రిపోర్టర్, అతని స్నేహితుడు ఇద్దరు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం, పది రోజులకు సరిపడే నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో దాతలు ముందుకు రావాలని వారు కోరారు. మెడగొని రాజమౌళి గౌడ్, మాచిడి సత్యనారాయణ గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వివేకానంద లిటిల్ జీనియస్ స్కూల్, ముందస్తు క్రిస్మస్ సెలబ్రేషన్స్



**గంగాధర, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధరలోని క్రిస్మస్ పండగ సందర్భంగా మధురానగర్‌లోని వివేకానంద లిటిల్ జీనియస్ స్కూల్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ సెలబ్రేషన్‌లో భాగంగా పిల్లల పాటలు ,నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలందరికీ ఛైర్మన్ లక్ష్మ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ ఉషారాణి గారు స్వీట్స్, చాక్లెట్స్ పంపిణీ చేసి వారిని అభినందించారు.

# ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి



**నర్సంపేట, డిసెంబర్ 24(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో పాస్టర్ రూబెన్ మరియు వారి బృందం డిపో ఉద్యోగులు అందరు కలిసి కేకు కట్ చేసి, ప్రార్థన చేసి ఏసు ప్రభు పుట్టినరోజు రోజు విశిష్టత మరియు డిపో ఉద్యోగులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని,సూపర్ వైజర్ డిఎస్ నారాయణ మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆధ్వర్యంలో జరుపుకున్న ముందస్తు క్రిస్టమస్ వేడుకలు

**తొర్రూరు ప్రతినిధి,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ రీజినల్ టి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్‌స్థానిక తొర్రూర్ డిపో ఆవరణలో ప్రయాణికుల మధ్యన ఘనంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రయాణికులకు, చిన్నపిల్లల కేరింతల మధ్యలో కేక్ కట్ చేసి చాక్లెట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టీ ఐ రజిత, మల్లికార్జున్, కె.వి.రెడ్డి,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



## రెంటం స్మితను అభినందించిన ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్




**వెల్గటూర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ కుమ్మర పల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి బేస్ బాల్ జట్టుకు ఎంపికైన సందర్భంగా రెంటం స్మిత ను ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ మంగళవారం పాఠశాలలో అభినందించారు. జగిత్యాలలో రాష్ట్రస్థాయి బేస్బాల్ అసోసియేషన్ నిర్వహించిన డిసెంబర్7,8,9,తేదీలలో నిర్వహించిన సందర్భములో ప్రతిభ కనబరిచిన స్మిత ఈ నెల 25,26,27,తేదీలలో పంజాబ్ లో జరిగే జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు వెళుతున్నందుకు ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ పి.ఈ.టి అధ్యాపక బృందం మరియు జగిత్యాల జిల్లా బేస్ భాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి కార్యదర్శి కొప్పుల గంగాధర్ (శర్మ ) నాతో కలిసి అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానం



**గంగాధర, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గంరామడుగు మండలం అంబేద్కర్ విగ్రహఆవిష్కరణఈ నేల 26రోజున శానగర్ స్వేరోజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందించడం జరిగిందిమానవ హక్కుల పరిరక్షణ సంస్థ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పుల్కం నర్సయ్య మాట్లాడుతూఅంబెద్కర్ ఆశయాలు ఆయన చూపిన మార్గంలో నడవాలని యువత కూడా మంచి మార్గంలో నడవాలి ఆశిస్తూ న్నాను ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పర్లపెల్లి మనోజ్ వెంకటేష్ కొట్టె మురళి పాల్గొన్నారు.

## రైతులకు నీటినందిస్తానని హామీ ఇచ్చినా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండిగంగాధర మండలంలోని నారయణపూర్ చెరువు నీటి కోసం ఎల్లంపల్లి నుండి నీటిని విడుదల చేయలని గంగధార మండలంలోని వివిద గ్రామల రైతులు గౌరవ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా మేడిపల్లి సత్యం అన్న కోరాగ సానుకులంగా స్పందించి వారం రోజుల్లో నీటిని విడుదల చేయిస్తనని నియోజకవర్గంలో ఒక గుంట కూడ ఎండిపోకుండా రైతులను కాపాడుకుంటానని తెలియజేయటం జరిగింది.

## అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ సన్మాన్ మార్చ్ ర్యాలీ..

**కరీంనగర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిండు పార్లమెంటు సాక్షిగా భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్, హుజురాబాద్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అమిత్ షా తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, వెంటనే కేంద్ర హోమ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.




# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలకు నగరంలో కాంగ్రెస్ నాయకుల నిరసన ర్యాలి...





**కరీంనగర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఏఐసీసీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ ర్యాలీ నగరంలోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి అక్కడి నుండి ఇందిరా చౌక్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిరసన ర్యాలీ చేపట్టారు కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయం ఛైర్మన్ సత్తు మల్లేష్ కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు పురుమల్ల శ్రీనివాస్,ఒడితల ప్రణవ్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు,కార్యకర్తలు ఈసందర్బంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో మౌలిక వాసులను వేల సంవత్సరాలుగా మతం పేరుతో దోపిడీ చేస్తున్న మనువాదుల నుండి రక్షించడానికి ఇప్పటివరకు ఏ దేవుడూ రాలేదు. కానీ, ఈ అన్యాయం, అణచివేత, దోపిడీకి గురైన మా ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపంలో హక్కులు ప్రసాదించారు వారి వల్లనే అభివృద్ధి దిశగా నడిస్తున్నాం అంబేద్కర్ పేరు మా కోసం ఫ్యాషన్ కాదు, అది ఒక విప్లవం.నిండు పార్లమెంటు సభలో బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా, నువ్వు ఈరోజు మంత్రిగా ఉన్నావంటే, అది అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కుల వలన మాత్రమే అన్నది గమనించాలి.కానీ, భారతదేశంలో మనువాదాన్ని వ్యాప్తి చేసేందుకు, అంబేద్కర్ వాదుల్లో పెరుగుతున్న చైతన్యాన్ని అణగదొక్కడానికి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజాస్వామ్యానికి అవమానకరం, ప్రమాదకరం అమిత్ షా తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తన మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు లేదంటే దేశవ్యాప్తంగా విద్యార్థులను, ప్రజాస్వామ్య వాదులను ఐక్యంగా చేసి, బీజేపీ మరియు దాని అనుబంధ మనువాద శక్తులపై నిరంతరం పోరాడతామని హెచ్చరించారు అనంతరం భారత రాష్ట్రపతికి రాసిన మెమోరాండం జిల్లా అడిషనల్ కలెక్టర్ కి అందించారు.

# లోకసభలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై వ్యాఖ్యలకు నిరసన

- విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- బైక్ ర్యాలీ కలెక్టర్‌కు వినతి



**వెల్గటూర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పిలుపుమే రకు మంగళవారం జగిత్యాల జిల్లా పట్టణములో ఇందిరా భవన్ నుండి చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాడి నరసింహారావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు విజయ తో కలిసి అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్రమంత్రి చేసిన దేశ ప్రజల క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ అందరివాడు అని దేశ ఉన్నత స్థాయి పదవిలో ఉండి ఇలా మాట్లాడడం అమీషాకు తగదని ఆయన అన్నారు.

# ముక్తేశ్వర ఎత్తిపోతల సాగునీటి సంఘం అధ్యక్షునిగా సంఘ రాయలింగు

- ఉపాధ్యక్షుడిగా బిడారి భూమయ్య, కార్యదర్శిగా గదాస్ పోచయ్య



**వెల్గటూర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామానికి చెందిన శ్రీపాద ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ముత్తునూర్ ముక్తేశ్వర ఎత్తిపోతల సాగునీటి వినియోగదారుల సహకార సంఘానికి అధ్యక్షునిగా సంఘ రాయలింగు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆనవాయితీ ప్రకారం రాంనూర్ గ్రామానికి చెందిన రైతుకు ఉపాధ్యక్షుడిగా బిడారి భూమయ్య, కార్యదర్శిగా గాదాస్ పోచయ్య, పాలకవర్గ సభ్యులుగా సంఘ తిరుపతి, సంఘ సత్యమ్మ, సింగం లచ్చయ్య గౌడ్, చేపూరి భూమయ్య, మాంచర్ల రాజవ్వ, కుషన్ పెల్లి లక్ష్మిఎన్నుకున్నారు. ముత్తునూర్ మరియు రాంనూర్ గ్రామ ప్రజలకు రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై మరియు పాలకవర్గ సభ్యులపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రైతులకు సాగునీరు ఇబ్బందులు లేకుండా రైతుల, నాయకుల, ప్రజల, అధికారుల సహకారముతో ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ అనుమాల తిరుపతి మాజీ ఎంపీటీసీ అనుమాల మంజుల శ్రీనివాస్, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు సంఘ వెంకటగిరి, సంఘ పెద్దన్న గారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# మినిమం టైం స్కేల్ వర్తింపు చేయాలి

- డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరెల్లి శ్రీను
- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో వినతి
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం





**ఖమ్మం, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకులుగా పని చేస్తున్న వారికి "మినిమం టైం స్కేల్" వర్తింపచేయాలని ఖమ్మం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరెల్లి శ్రీను కోరారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల బృందం కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా ఈ వ్యవస్థలో పనిచేస్తున్నామని, గంటల ప్రాతిపదికన వేతనాలు చెల్లించటం వల్ల తాము తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని, దీనివల్ల అప్పులు పాలవుతున్నామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిరక్షణలో అతిధి అధ్యాపకులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. కళాశాలల అడ్మిషన్స్ పెంచటంలో, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాదించటంలో, విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడంలో చేస్తున్న మా కృషికి ప్రభుత్వం ఆదరించాలని కోరారు. ఎన్నికలకు ముందు హనుమకొండ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న వారందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపు చేసి నెలకు 50,000 జీతంతో పాటు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి సంవత్సరం ఉద్యోగాలలో కొనసాగిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. తమకి ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసుగు రాజీరెడ్డి, కొమ్ము జల్ అభిజిత్ దేవ్, జెల్లా రాంప్రసాద్, ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ కొమ్ము నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని వీరన్న, కోశాధికారి వనం పుల్లారావు, జిల్లా సీనియర్ అధ్యాపక సభ్యులు దుర్గ భవాని చౌదరి, రోహిణి, అప్పారావు, శ్రీనివాసరావు, ఉపేందర్, షాహీన్, మహబూబ్ బకాష్, స్వప్న, సావిత్రి, బబ్ల్యా, లక్ష్మణ్, వినోద, శ్రీజ, శ్రీను, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు ఉషా పావని, శేఖర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన కొప్పుల



**వెల్గటూర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం తాళ్ల కొత్తపేట, చెగ్యాం, శాఖాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు కోలచరణ్ తల్లి ఉమారాణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శాఖాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు కొత్త హరీష్ తండ్రి సత్తయ్య అనారోగ్యముతో బాధపడుతూ ఇటీవల మరణించిన సత్తయ్య చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.చెగ్యాం పార్టీ సీనియర్ కార్యకర్త బొద్దు రామయ్య అనారోగ్యముతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు చెల్లూరి రామచంద్ర గౌడ్, ఎండపల్లి సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎల్లేటి కృష్ణారెడ్డి, పత్తిపాక వెంకటేష్,మాజీ సర్పంచ్ ద్యావన పెల్లి లక్ష్మీ ఎల్లయ్య, బద్రి సత్యం పొడేటి రవి, కొత్త హరీష్ నాయకులు పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, సన్నీల్ పాల్గొన్నారు.

# చొప్పదండిలోని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గానికి వరప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిలుస్తుంది.నారాయణపూర్ రిజర్వాయర్ జలకళను సంతరించుకుంటూనే పంటలకు సాగునీరు అందుతుంది.చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నాము. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తాం. రైతులు ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాము. కాగా నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి యేసంగి గంటలకు సాగునీరు అందజేస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు నియోజకవర్గ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో ఛైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్,పద్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు, బొడ్డు మహేష్, కరుణాకర్ ,మధు,పడితపల్లి కిషన్,ముద్దం నగేష్,వేముల అంజి, ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.



# రైతు కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా ప్రతి పేద వ్యవసాయ కూలికి భరోసా ఇవ్వాలి ఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారము పేదలకు పథకాలు అందించాలి. నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తిచేసిన వ్యవసాయ కూలీలకే ఆర్థిక భరోసా కింద పన్నెండు వేల రూపాయలు ఇస్తామనడం మోసం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏట 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి లింకు పెట్టడం ఏంటి సంవత్సర కాలంలో వంద రోజులు పూర్తిచేసిన ఉపాధి కూలీ ఒకటి రెండు శాతం మాత్రమే గ్రామాల్లో ఉంటారు మిగతా కూలీలకు మొండి చెయేనా ఒకటి రెండు ఎకరాల లోపు ఉన్న సన్న చిన్న కారు రైతులకు జాబు కార్డు ఉన్న అనహరులుగా చేసే కుట్ర ఉద్యమ నాయకుడు కెసిఆర్ చెప్పిన విధంగా వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి వ్యవసాయ కూలికి ఆంక్షలు లేకుండా ప్రతి ఏటా 12 వేల ఆర్థిక సహాయం చేయాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసిన ఉపాధి కూలికి మాత్రమే 12 వేల ఆర్థిక సహాయం అందచేస్తామని ఆంక్షలు పెట్టడం మోసపూరితం తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట నుండి ఆ పైగా ఎంతో కొంత వ్యవసాయ భూమిని కలిగిన సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉంటారు తమ భూమిలో పనిచేసుకొని మిగిలిన రోజులలో ఉపాధి పనులకు పోతూ జీవనం కొనసాగిస్తారు ఇలాంటి క్రమంలో అట్టి కుటుంబం 100 రోజుల పని దినాలు ఎలా పూర్తి చేస్తారు. ఉపాధి హామీ పనులు జరిగిన గడిచిన సంవత్సర కాలంలో ఏ గ్రామం లో పరిశీలించిన రెండు శాతం కు మించి వంద రోజుల పని దినాలు పూర్తిచేసిన కూలీలు లేరు ఇలాంటి ఆంక్షలు పెట్టి కొద్దో గొప్ప వ్యవసాయ భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఈ పథకానికి అనర్హులని చేసే కుట్ర రేవంత్ ప్రభుత్వం చేస్తుంది. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ఉంటే ఆ రైతు తన సొంత భూమిలో పనిచేసుకున్న కూలి దినాలు పరిగణంలోకి తీసుకునేది.కావున వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి లేదా జాబు కార్డు కలిగిన ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందించాలి. వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు సన్నాలు పండించిన వారికే బోనస్ అని చెప్పి రైతాంగాన్ని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను కూడా మోసం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు అయ్యేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని అడుగడుగున ఎండగడతామని హెచ్చరిస్తున్నాం అనిమాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓరియంట్ సిమెంట్ కర్మాగారాన్ని అదానికి అమ్మకండి కార్మికులకు అన్యాయం చేయకండి





**కాజీపేట మండల ప్రతినిధి, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాజీపేట మండలం దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం గేటు ముందు శాంతియుతంగా సభాపట్ రాములు నాయక్ పర్మినెంట్ కార్మికులు 24 గంటల దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేవపూర్ ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో బెల్లంపల్లి నుండి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ E-2831 అధ్యక్షుడు ఎస్. రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో 24 గంటలు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి బుధవారం ఉదయం 9 గంటల వరకు నిరాహార దీక్ష కార్యక్రమం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గేట్ పక్కన నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, కార్మిక యూనియన్ అధ్యక్షుడు ఎస్. రాములు నాయక్ మాట్లాడుతూ సి.కే బిర్లా యాజమాన్యం ఆధాని గ్రూపుకు అమ్మకం చేస్తున్న క్రమంలో స్థానిక ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,నాలుగో ప్లాంట్ విస్తరణ లో భాగంగా 4 వేల ఉద్యోగాలు యాజమాన్యం కల్పిస్తానని చెప్పిన క్రమంలో ప్రస్తుతం కాంట్రాక్టు లో పనిచేస్తున్న కార్మికుల ను పర్మినెంట్ చేయాలని, భూములు కోల్పోయిన వారికి హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పిస్తూ నష్టపరిహారం చెల్లించాలని, చదువుకున్న స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉచిత విద్య మరియు ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ మరియు త్రాగు నీరు అందించాలని,నాలుగో ప్లాంట్ విస్తరణ లో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పెట్టి స్థానిక ఆదివాసుల కు మరియు గ్రామ, మండల, నియోజకవర్గ, ప్రజలకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ నాయకులు తట్ర.భీంరావ్, వై. శ్రీనివాస్, సార.రాజయ్య, సామ. సనత్ రెడ్డి, సిహెచ్ తిరుపతి రెడ్డి, మాడవి. గంగారాం, ఈ కార్యక్రమానికి మద్దతు గా ప్రజా సంఘాల నాయకులు సీపీఐ కార్యవర్గం మేదరి సంఘం నాయకుడు సర్వేషము,యాదవ సంఘం నాయకులు పెద్దగోళ్ల. భూమన్న, యం ఆర్ పి ఎస్ నాయకులు శంకర్, మంచిర్యాల మున్సిపల్ సింగరేణి యూనియన్ నాయకులు జైపాల్, సువిన్ ,రాజ్ ముదిరాజ్, సత్యనారాయణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి మహిపాల్ రెడ్డి,ఏ జి ఐ సీతారాం రెడ్డి,శివాజీ, సుధాకర్ రెడ్డి, నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, సంద్ర. బాపు, ఓరియంట్ సిమెంట్ మాజీ కార్మికులు సామ. రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ విలాస్ ,స్వామి తదితరులు మద్దతు తెలిపారు.

# న్యాయవాదులు లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రమంత్రి...



**కరీంనగర్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ న్యాయవాదులకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు నిమిత్తం నిధులు మంజూరు చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ న్యాయవాదులకు హామీ ఇచ్చాడు. మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి భేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంత్రికి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రాజ్ కుమార్ 1500 కు పైగా ఉన్న న్యాయవాదులు ఉన్న కరీంనగర్ బార్ అసోసియేషకు, న్యాయవాదులు మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి ఒక్క కాన్ఫరెన్స్ హాల్, న్యాయవాదులకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు నిమిత్తం నిధులు మందులు చేయాలని కోరారు, వెంటనే స్పందించిన మంత్రి సంక్రాంతి లోపు డిజిటల్ లైబ్రరీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యక్షులు రఘువీర్, జాయింట్ సెక్రెటరీ బీమా సాహెబ్, లైబ్రరీ సెక్రెటరీ కటకం రాజేందర్, స్పోర్ట్స్ సెక్రెటరీ మేడిపల్లి రవి, సీనియర్ ఈసీ నెంబర్ సుంకి దేవికిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి ప్రజల సహకరించాలి: సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



**బయ్యారం, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించిందని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు పంపిణీ జరుగుతుందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బయ్యారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ తో కలిసి సర్వేలో పాల్గొని లబ్ధిదారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పంపిణీ జరుగుతుందని,ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.సర్వేకు వచ్చే సిబ్బందికి పూర్తి వివరాలు తెలియజేసి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్,గ్రామ పంచాయతీ సిబ్బంది,అధికారులు తదితరులు ఉన్నారు.

# క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

- మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు సందెల రాజు



**హసన్‌పర్తి, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** యేసు క్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసు క్రీస్తు జన్మించి నేటికి 2024 సంవత్సరాలు దాటిన యేసు కరుణా మయుడు గాను దయామయుడు గాను క్రైస్తవులతో ఆరాధనలు అందుకుంటున్నాడు. రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టు సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబర్ 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో సామ్రాజ్యంలోని నజరేతు పట్టణములో ఉండే మరియా యోసేపు కు వివాహం నిశ్చయమైంది. ఒక రోజున మరియ కి గాబ్రియేల్ దేవదూత కలలో కనిపించి నీవు దైవానుగ్రహం పొందావు కన్యగానే గర్భం దాల్చి ఒక కుమారుని కనెదవు అతనికి యేసు అని పేరు పెట్టాలని అతడు దేవుని కుమారుడు అని తెలిపింది. (యేసు అనగా రక్షకుడు అని అర్థం)దేవదూత చెప్పిన విధంగానే మరియ మాత గర్భం దాల్చింది ఈ విషయం తెలిసిన యోసేపు ఆమెను వివాహం చేసుకోరాదని నిర్ణయించుకున్నాడు. ఒక రోజు యోసేపు కు రాత్రి కలలో దేవదూత కనిపించి నీవు మరియ ను విడిచి పెట్టవద్దు. ఆమె దేవుని అనుగ్రహం వలన గర్భం దాల్చింది. ఆమెకు పుట్టిన శిశువు దేవుని కుమారుడు తనను నమ్మిన ప్రజలందరినీ వారి పాపాల నుంచి రక్షిస్తాడు అని పలికింది దీంతో యోసేపు దైవాజ్ఞ ను అనుసరించి మరియ ను ప్రేమతో ఆదరించాడు. యోసేపు మరియ తమ స్వగ్రామమైన బెత్లెహేమ్ కు బయలుదేరారు. వారు చేరుకోగానే వసతి దొరకలేదు చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రయం కల్పించాడు అక్కడే యేసుకు మరియ జన్మనిచ్చింది. ఆ రాత్రి ఊరి పక్క పొలాల్లో కొంత మంది తమ గొర్రెల మందలకు కాపలా కాస్తున్నారు ఆ సమయంలో ఆకాశము నుంచి ఒక దేవదూత ముందుకు దిగి వచ్చాడు ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసారించడం తో గొర్రెల కాపరులు భయపడ్డారు అప్పుడు ఆ దేవదూత మీరు భయపడకండి మీకు ఒక సంతోషకరమైన శుభవార్తను తెలియజేయడానికి వచ్చాను బెత్లహేమ్ లో నీ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు ఆయనే మీ అందరికీ ప్రభువు ఒక పసికందు గుడ్డలో చుట్టి పశువుల తొట్టిలో అమ్మ పొత్తిళ్లలో పడుకొని ఉంటాడని ఇవే మీకు ఆనవాళ్లని అతడే లోక రక్షకుడు అని చెప్పాడు గొర్రెల కాపర్ల తో ఈ విషయం చెబుతుండగనే ఆ ప్రాంతమంతా ఆకాశమును నుండి దిగివచ్చిన దేవ దూతలతో నిండిపోయింది. అలా అక్కడికి వచ్చిన దేవ దూతలు దేవున్ని పాటలు పాడుతూ స్తుతించారు. గొర్రెల కాపరులు హుటా హుటిన దేవదూత చెప్పిన పశువుల పాక ను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకుని ఉన్న శిశువు తో పాటు మరియ జోసఫ్ లను చూశారు. దేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికీ తెలియజేశారు. క్రిస్మస్ పండుగకు చాలా రోజుల ముందే పండుగ సందడి మొదలవుతుంది దీనికోసం క్రైస్తవులు తమ ఇళ్ళను, చర్చిలను, అందంగా అలంకరిస్తారు వెదురు బద్దలు రంగుల కాగితాలతో ఒక పెద్ద నక్షత్రాన్ని తయారు చేసి ఇంటిపై పెడతారుఅలాగే తమ ఇంట్లో క్రిస్మస్ ట్రీనీ ఏర్పాటు చేస్తారు దీన్ని రంగు రంగుల కాగితాలు నక్షత్రాలు, గంటలు చిన్నచిన్న గాజు బోనాలతో అలంకరిస్తారు. ఇది ఈ పండుగ ప్రత్యేకత క్రిస్మస్ ముందు రోజు రాత్రి శాంతా క్లాస్ ఆకాశము నుంచి ధ్రువపు జంకలు లాగే బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని నమ్ముతారు అందుకోసం పిల్లలు తమ మేజోలను వేలాడదీసి ఉంచుతారు ఇలా ఉంచితే శాంతి క్లాస్ వాటిలో బహుమతులను వేసి వెళ్తాడని నమ్మకం క్రిస్మస్ రోజున బంధు మిత్రుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతారు ఈ క్రిస్మస్ సంవత్సరానికి ఒకసారి మాత్రమే వస్తుంది కాబట్టి వచ్చినప్పుడు ప్రేమాభిమానాలను సుఖ సంతోషాలను తెస్తుందని నమ్ముతారు.

# ఆకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- కాంటాలు పెట్టిన ధాన్యం బస్తాలను వెంటనే తరలించాలి..
- కందునూరు శ్రీను డిమాండ్



**గార్ల, డిసెంబర్24(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల వ్యాప్తంగా మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాతలు ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కల్లాలలో అరబోసుకుని కాంటాల కోసం ఎదురు చూస్తుండగా ఆకాల వర్షంతో వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లిందని ఆవేదన వెలిబుచ్చారు. ఆకాల వర్షానికి వరి ధాన్యం తడిసి రైతుల కష్టం నీటి పాలైందని ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వర్షాలు మరికొన్ని రోజుల పాటు ఉండే అవకాశం ఉన్నందున వరి కల్లాల వద్ద ఇప్పటికే కాంటా లు పెట్టి నిల్వ ఉంచిన వరి ధాన్యం బస్తాలను ఎగుమతి చేసేందుకు అధికారులు, మిల్లర్ లు వాహనాలను తక్షణమే ఏర్పాటు చేసి బస్తాలను తరలించేందుకు కృషి చేయాలని కోరారు.



# 2025 మాదిగ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**కరీంనగర్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** లింగంపల్లి బాబు జిల్లా అధ్యక్షులు తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం మరియు నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కరీంనగర్ ఆధ్వర్యంలో మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ, మాదిగ డైరీ 2025 కరపత్రం ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సముద్రాల లక్ష్మణ్ డిసిసి సెక్రెటరీ కరీంనగర్ రేడ్డి గాని రాజు ఎస్సీ సెల్ తిమ్మాపూర్ మండల్ కాంగ్రెస్సముద్రాల అనిల్ యూత్ కాంగ్రెస్ మానకొండూర్ జీడి శ్యామ్ ఎక్స్ సెక్స్ డైరెక్టర్ మానకొండూర్ ఉప్పులేటి సతీష్ వచ్చినూర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాతంగి సతీష్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తిమ్మాపూర్ ఉప్పులేటి శంకర్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ మొగులూరు కుమార్ మొగిలిపాలెం యూత్ కాంగ్రెస్కోంద్రు సురేష్ యూత్ కాంగ్రెస్ మానకొండూరు ప్రజెంట్ మాకాల పరశురాములు యూత్ కాంగ్రెస్ గాలి అనిల్ బోయిన చంద్రయ్య పాల్గొనడం జరిగింది.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

- జయముఖి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.వాసుదేవమూర్తి



**నర్సంపేట,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నర్సంపేట నర్సంపేట మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలోని విద్యార్థిని,విద్యార్థులు ఉత్సహంగా క్రిస్టమస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జననం గురించి విద్యార్థిని విద్యార్దులు నాటక ప్రదర్శన ద్వారా సభికులకి తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రార్థనలు చేశారు. పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. వాసుదేవమూర్తి మాట్లాడుతూ క్రీస్తు భోధనలు సర్వమానవాలికి శ్రేయస్కరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు,మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా షహీదీ దివాస్ గురుక లంగర్(అన్నదానం) కార్యక్రమం...




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని తిరుమలనగర్ ఆటోస్టాండ్, కట్టారాంపూర్ రోడ్డులో షహీదీ దివాస్ గురుక లంగర్ (అన్నదానం) కార్యక్రమాన్ని మాత గుజ్రీ, సుఖ్మణి మహిళ గ్రూప్ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మహిళ గ్రూప్ గ్రూపు సభ్యులు, మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు. వీరితో అన్ని కులమతాల వారు పాల్గొన్నారు, ప్రతి సంవత్సరం లాగ ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మాత గుజ్రీ, సుఖ్మణి మహిళ గ్రూప్ గ్రూపు సభ్యులు తెలిపారు,

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,డిసెంబర్ 24( పి సి డబ్ల్యూ న్యూస్ )జగిత్యాల పట్టణ కేంద్రంలోనివిద్యానగర్ కు చెందిన బి. శేఖర్కుసీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.15,500,రాయికల్ పట్టణానికి చెందిన జి.మల్లారెడ్డికి సీఎంసహాయ నిధి ద్వారా మంజూరైన రూ.13,000 విలువగల చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాత్ సింగ్ ఠాగూర్,రంగు మహేశ్, బైరి మహేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**• మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** బాబాసాహెబ్ అంబేద్కర్ పై మరియు రాజ్యాంగం పైన అమర్యాదగా మాట్లాడిన బీజేపీ నేత, కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి ఇందిరా చౌక్ వరకు బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం అనేది ఒక రక్షణ కవచం లాంటిది, అహర్నిశలు కృషి అలాంటి రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారిపై బిజెపి నేత అమిత్



షా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం... ఒక మహిళ మరణానికి కారణమైన సినీ హీరో అల్లు అర్జున్ కు మద్దతుగా మాట్లాడిన బండి సంజయ్, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించినా స్పందించలేదు. ఈ వ్యవహారంపై కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు ఎదిగిన విషయాన్ని బండి సంజయ్ గుర్తించాలి. మొన్నటి ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే వారేమోనని అనుమానం కలుగుతుంది. అంబేద్కర్ మా దేవుడని దళిత జాతి బిడ్డలు గర్వంగా చెప్పుకుంటారు. రాజ్యాంగం ద్వారా అందరికి సమాన హక్కులు కల్పించిన మహాత్ముడు అంబేద్కర్ అంబేద్కర్ భిక్షతో నేడు లోక్సభలో కూర్చుని నేడు వారిపై, వారు రచించిన రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్న బిజెపి నేతలు దాడి చేస్తున్నారు, అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన అమిత్ షాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.అదానీ వ్యవహారంలో జెపిసి వేయమన్నందుకే రాహుల్ గాంధీ ని బిజెపి నేతలు అడ్డుకుంటున్నారు.దేశ ప్రజలందరూ సమైక్యంగా పోరాడి బిజెపి నేతలను తరిమి కొట్టాలి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో బడుగు బలహీన వర్గాల ప్రజలందరి మనస్సు గాయపడింది. అంబేద్కర్ గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి, కేంద్ర ప్రభుత్వం అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే బడుగు బలహీనర్గాల ప్రజలు మీకు తప్పకుండా బుద్ధి చెప్తారు అని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రహమత్ హుస్సేన్, సమద్ నవాబ్, అనుబంధ సంఘాల, అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా/ నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరైనారు.

# బాధితులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని పెద్దవంగర, తొర్రూరు పట్టణానికి వివిధ గ్రామాలకు సంబంధించిన 46 మంది బాధితులకు మంజూరైన 15,13,000 రూ సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె



సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు రైతన్న అతలాకుతులం..

**గార్ల, బయ్యారం డిసెంబర్ 24, (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రబావంతో ఈ నెల 29 వరకు ఉరుములతో కూడిన ఒక మోస్థారు వర్షం పడుతుందని వాతావరణ శాఖ పేర్కొన్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గార్ల, బయ్యారం మండలాలలో అకస్మాత్తుగా సాయంత్రం కాలం లో 6:30 కి వర్షం కురియడంతో మార్కెట్ యార్డులలో, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పాక్షికంగా తడిసింది, దీనితోపాటు కాంటా అయిన బస్తాలు ఎగుమతి లేక సెంటర్లలో నిలిచిపోవడంతో వర్షాభావాన్ని తట్టు కోవడానికి సరైన వ్యవస్థ లేకపోవడంతో పండించిన తర్వాత కూడా రైతులం నష్టపోతున్నామని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. తేమ పేరుతో, ఎగుమతి పేరుతో, మార్కెట్లలో పోసిన వరి ధాన్యం కాంట అయిన బస్తాలను తరలించకపోవడం వల్ల,అదే విధంగా సరైన తేమశాతం వచ్చినా కూడా కాంటా కాకపోవటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రైతాంగం విన్నవించుకున్న క్రమంలో సోమవారం ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాల వద్దకు చేరుకుని అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉందని వెంటనే బస్తాలను ఏఎంసి గిడ్డంగులకు తరలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను వెంటనే ఆయా మండలాల ఏఎంసి గిడ్డంగులకు బస్తాలను తరలించాలని ఆదేశించినా ఫలితం లేకపోయిందని ఇరు మండలాల రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా వెంటనే కాంట అయిన బస్తాలను గిడ్డంగులకు తరలించాలని, మిగిలిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఫాల్తిన్ కవర్ పట్టాలను రైతులకు అందజేయాలని వివిధ రైతు సంఘాలు పాలకులను, అధికారులను కోరుతున్నారు.

## కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మోడల్ స్కూల్



**టేకుమట్ల, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాఠశాలలతో సమానంగా ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు మొగుళ్ళపల్లి మండలంలోని కోరికిశాల లోని మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తాళ్లపల్లి రాకేష్ అన్నారు. ఉపాధ్యాయులు రాఘవరెడ్డి పేట టేకుమట్ల అంకుశాపూర్, సుబ్బ కృపల్లి సోమనపల్లి, ఆసిరెడ్డిపల్లి లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆరవ తరగతిలో 100 సీట్లు 7, 8, 9, 10 తరగతి తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని,మరియు ఈ సదవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపు కొమురెల్లి, యారా దేవేందర్, అందె కుమార్, అజయ్( పి ఈ టి ), మార్క కిరణ్, పొతుగంటి మహేష్, గౌడ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మినీ స్టేడియంను పరిశీలించిన జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంను,గ్రౌండ్ ఇండోర్ స్టేడియంను, స్విమ్మింగ్ పూల్ను కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీ లించారు. స్టేడియంలో కావాల్సిన మరమ్మతులను చేయిం చాలని అధికారులకు సూచించారు.స్విమ్మింగ్ పూల్వాటర్ని టెండరింగ్ ద్వారా శుభ్రపరచాలని,అలాగేఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కల ను తొలగించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డిఓమధు సూదన్,మున్సిపల్కమిషనర్, తహసీల్దార్ తదితరులున్నారు.

## క్రైస్తవ సోదర, సోదరిమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు , రాష్ట్ర ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీ యమని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందో త్సహాలతో క్రిస్మస్ను జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరనీ యమని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహెూన్నత సందేశాలని పేర్కొన్నారు. మానవాళిని సత్య మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.

# వరంగల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని.. క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయ నిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోద రీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన మున్సిపల్ అధికారులు



**జగిత్యాల, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం మున్సిపల్ వార్డు ఆఫీస్ అధికారులు ఎమ్మెల్సీజీవన్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని అన్నిపనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకుసూచించారు. ఏదైనా సమస్య ఉంటే వీలైనంతతొందరగా నా దృష్టికితీసుకురావాలనిసూచించారు.

# ఘనంగా ఆర్పిఐ పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ అత్తవాలె రాందాస్ జన్మదిన వేడుకలు

**• పండ్లు, బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ**



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్.పి.ఐ పార్టీ నేషనల్ ప్రెసిడెంట్, సోషల్ జస్టిస్ ఏంపవర్ మెంట్ కేంద్ర మంత్రి అత్తవాలె రాందాస్ జన్మదిన వేడుకలను ఆర్.పి.ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తో పాటు, హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పండ్ల పంపిణీ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర చంద్రమౌళి. స్టేట్ మహిళా ప్రెసిడెంట్ సరిగోమ్ముల స్నేహలత, హనుమకొండ జిల్లా అధ్యక్షులు దక్క ప్రభాకర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వక్కల కుమార్ లు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆ ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహెూన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని బెరాక చర్చిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు.. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన తర్వాతనే శకము ప్రారంభమైందని తద్వారా క్రీస్తుపూర్వం క్రీస్తుశకంగా పిలవబడుతుందనిఅన్నారు ప్రేమ కరుణత్యాగం, దయ, శాంతి వంటి గుణాలు కలిగిన ఏసుప్రభు బోధనలను క్రైస్తవులు విధిగా పాటించాలని అన్నారు.. క్షమా క్షమాగుణం కనికరం సమాధానము కలిగి క్రైస్తవులు జీవించాలని అన్నారు.. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలనే వాక్యం బైబిల్ అంతటిలో ప్రధానమైన ఘట్టంగా నిలుస్తుంది అని అన్నారు... ప్రపంచ శాంతి కోసం ,అందరి సంక్షేమం కోసం ప్రార్థన చేయడమే బాధలో ఉన్న ఉన్న వారికి సహాయం చేయడం అసలైన క్రిస్మస్ అన్నారు.. క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలనిఅన్నారు. గోపాలరావుపేట ఏఎంసీ చైర్ పర్సన్ బొమ్మర వేణి తిరుమల, తాసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ పాస్టర్లు అబ్రహం ,పౌలు, ఏలియా కాంగ్రెస్ నాయకులుకోల రమేష్ , మండల అధ్యక్షులు మాజీ బొమ్మెర వేణి తిరుపతిపూరెల్ల గోపాల్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కర్ణ శ్రీనివాస్ బాపు రాజు మడ్డి ఆంజనేయులు బాలా గౌడ్ మహమ్మద్ అసిఫ్ నూనె సత్యం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మున్సిపల్ ఛైర్మన్ అంగోతు అరుణ బాబాయ్ డిసి తండా గ్రామ మాజీ సర్పంచ్ అంగోతు రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.., మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన భూక్యా రాజు, అంగొతు భీకి, భూక్యా గణేష్ లు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందగా.., మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం భవాని కుంట తండా కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నునావత్ ఖీమా నాయక్ అన్న కుమారదు నునావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా.., వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**జగిత్యాల,డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లారాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి నర్సయ్య (56) అనే వ్యక్తి మంగళవారంవిద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్సై సుధీర్ రావుతెలిపారు. తన వ్యవసాయ భూమిలో గడ్డపారతోపొలం పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తుసర్వీస్ వైరుపై గడ్డపార పడగా కరెంటు షాక్ తగిలిమృతిచెందాడని మృతుని భార్య గొల్లపెల్లి లింగుపిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- అన్ని కులాలకు, మతాలకు వర్గాలకు ఆరాధ్య దైవం
- అంబేద్కర్‌ని అవమానించడం అంటే జాతినిఅవమానించినట్లే
- అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..
- మోడీ వెంటనే అమిత్ షాతో బహిరంగ క్షమాపణ చెప్పించాలి
- క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలి
- ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని, కేఆర్ నాగరాజు





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని, కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని అవమానించే విధంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండ అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి నిరసన తెలిపారు. అనంతరం హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు మాట్లాడుతూ.. దేశంలో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఈ రోజు బడుగు బలహీన వర్గాలు, దళితులు అన్ని రంగాలలో నిలదొక్కుకుంటున్నారు అంటే అది అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే అని స్పష్టం చేశారు. అంబేద్కర్ లేకుంటే ఈ రోజు నేను ఇక్కడ ఉండేవాణ్ణి కాదని, బడుగు బలహీన వర్గాల ప్రజలు తల ఎత్తుకొని జీవించడం బీజేపీ పార్టీకి, ప్రభుత్వానికి నచ్చడం లేదని అన్నారు. అంబేద్కర్ ని అవమానించడం అంటే మొత్తం జాతిని అవమానించినట్లే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి విశ్వాసాలు, నమ్మకాలు వారికీ ఉంటాయని వాటిని కించపరిచే అధికారం ఎవరికీ లేదని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారు సబ్బండ వర్గాలకు ఆరాధ్య దైవమని తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధికార మదంతో మాట్లాడుతున్నారని, అయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోడీ వెంటనే అమిత్ షాతో దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పించాలని, మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యం దళిత ఎమ్మెల్యేగా ఉండగా బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయడం విడ్డూరం

**రామడుగు,డిసెంబర్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షా నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఎవరు చేస్తురో మాకు తెలియదు చొప్పదండి శాసనసభ్యులు ఎక్కడైనాకూడాలోకల్ఎమ్మెల్యేచేతవిగ్రహావిష్కరణ జరుప వలెను కేవలం టిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమం చేయడం చాలా దురదృష్టం ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకార్యకర్తలునాయకులు ఎవరు కూడా హాజరుకావద్దని కోరారుఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ తడగొండ ్బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నాము వారికి తెలిసి చేస్తున్నారు లేదా తెలియగా చేసుకున్నారు మాకు అర్థం అవ్వట్లేదుఎక్కడైనాశాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే వారు కూడా దళిత ఎమ్మెల్యే



టిఆర్ఎస్ పార్టీకి ప్రవీణ్ కుమార్ ను రాజీనామా చేసి లేదంటే ఎవరు పడితే వారు చేసే అవకాశం లేదు కనుక చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేయాలని వారు కోరారు.మాజీ ఎంపీపీ తడగొండ హనుమంతు ఇట్టి విగ్రహం ఆవిష్కరణ టిఆర్ఎస్ నాయకులతోని చేస్తురని మా దృష్టికి వచ్చింది అట్టి కార్యక్రమాన్ని మేము బై కార్డ్ చేస్తున్నాము ఎందుకనగా టిఆర్ఎస్ ఎలాంటి ఫోటో కాల్ లేనటువంటి నాయకులతో ఆ కార్యక్రమం చేపడం జరిగింది అది టిఆర్ఎస్ సభగా భావించి మేము కాంగ్రెస్ పార్టీ నుండి బైకాట్ చేస్తున్నాము దీనికి అందరూ గమనించి సహకరించగలరు అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జెట్టి పెల్లి వీరయ్య మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను తడగొండ హనుమంతు తడగొండ నర్సింగ్ బాబు మాల మహానాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ఎసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి నూనె సత్యం జవ్వాజి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం









**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** అవసరార్థులను ఆదుకోవడంలో నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ ముందు ఉండడం అభినందనీయమని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అన్నారు. మంగళవారం నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు నూగూరి చంద్రమోహన్, కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని ప్రభుత్వ మహిళా దివ్యాంగుల సదనంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు పుస్తకాలు అందించే కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జయంతి మాట్లాడుతూ.. మేమున్నా మంటూ ముందుకు సాగుతున్న నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కొనియాడారు. విద్యార్థులకు పుస్తకాలతో పాటు వాటర్ క్యాన్ తదితర వస్తువులను అందజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సబ్ రిజిస్ట్రార్ పొట్లపల్లి శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత రెడ్డి, రవి క్రిష్ణ, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ కారోనెట్ బిన్నీ, టెక్స్టైటైల్స్ రామ్ నివాస్ స్వీట్ హౌస్, స్వాగత్, స్వీట్ హౌస్, ఎస్. కుమారస్వామి , నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# రౌడీ షీటర్ల పట్ల కఠినముగా వ్యవహరించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినముగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్.ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

